ట్రంక్‌లైన్ పనులు పూర్తి చేస్తాం

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, మే17: ముగింపు దశలో నిలిపోయిన ట్రంక్‌లైన్ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలైన ఉదయ్‌నగర్ కాలనీ, న్యూ పద్మానగర్ కాలనీ, పద్మానగర్ కాలనీల ప్రధాన రోడ్డు మార్గాలగుండా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చొరవతో ఎస్ఎన్‌డీపీ నిధులతో విస్తారంగా నిర్మిస్తున్న ట్రంక్‌లైన్ నిర్మాణ పనులను పార్ల మెంట్ ఎన్నికల కారణంగా ముగింపు దశలో నిలిచిపోయాయి. ఈ విషయమై శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆయా కాలనీ లలో సందర్శించారు. ఈ సందర్భంగా కాల నీల వాసులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముగింపు దశలో సూర్యనగర్ కాలనీ వద్ద నిలిచిన ట్రంక్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనగర్ కాలనీలో ఒక పార్కు ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాలనీ వాసుల కోరిక మేరకు పార్క్ ఏర్పాటు చేసేం దుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ట్రంక్‌లైన్ నిర్మాణాల కారణంగా ధ్వంసమైన రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఆయా కాలనీల్లో అవసరమైన చోట రోడ్డు నిర్మాణాలను సైతం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీల్లో ఏ సమస్య తలె త్తినా తన దృష్టికి తీసుకు రావాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ ఈఈ కృష్ణారావు బీఆర్ఎస్ డివి జన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేత సుంకోజు కృష్ణమాచారి, డివి జన్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, నాయ కులు ఉమామహేశ్వర్, బొం బాయి, సదానం దరెడ్డి, చేగోని మల్లేశ్ గౌడ్, జగదీశ్, శ్రీకాంత్, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అష్టలక్ష్మి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

● మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


అష్టలక్ష్మి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, మే 17 : అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి శుక్రవారం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో తన మొక్కును తీర్చుకొని 21 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ గౌ రిశెట్టి చంద్రశేఖర్‌గుప్త ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సబితాఇం ద్రారెడ్డి దేవాలయంలోని అన్నప్రసాదశా లను, నిత్య అన్నదానం సత్రాన్ని కలియ తిరిగి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, నియో జకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అర విందర్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిలా రెడ్డి, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజీద్, ఇంటూరి అంకిరెడ్డి, ఆకుల అరవింద్ కుమార్, జగన్మో హన్‌రెడ్డి, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్యామ్‌గుప్త, మహేందర్‌రెడ్డి, పుష్పలతారెడ్డి, అనురాధ, స్వప్నారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 17 : వర్షాకా లంలో విద్యుత్ సమస్యలు తలెత్త కుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం శని వారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్ ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ గంజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి 7.30 వరకు, 11కేవీ ఆనంద్‌నగర్, 11కేఈ శాలివాహన నగర్, 11కేవీ గౌతమ్ నగర్, 11కేవీ జ్యోతిబాగ్ ఫీడర్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 8. 30 వరకు, 11కేవీ చంద్రయ్య హాట్స్ ఫీడర్ పరి ధిలో ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల వరకు, 11కేవీ గడ్డి అన్నారం బ్యాంక్ కాలనీ, 11కేవీ అక్బర్‌బాగ్ ఫీడర్ల పరిధిలో ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధి లోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ హనుమంత్‌రెడ్డి తెలిపారు.

నర్సింగ్ డే వేడుకలు

కొత్తపేటలోని ప్రాణహిత దవాఖా నలో ఇంటర్నేషనల్ నర్సింగ్ వేడు కలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో భాగంగా ఆసు పత్రిలోని నర్సింగ్ సిబ్బంది, వైద్య బృందంతో కలిసి ప్రముఖ ఆర్థోపె డిక్ వైద్య నిపుణులు డా.చిన్నమారి రాహుల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజానికి నర్సులు చేస్తున్న సేవలు చాలా గొప్పవని తెలి పారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాత నాన్ని తీసుకువచ్చిన ప్లోరెన్స్ నైటిం గేల్ పుట్టిన రోజు సందర్భంగా అంత ర్జాతీయ నర్సింగ్ డే వేడుకలు జరు పుకుంటారని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్స్ లు అంది స్తున్న తోడ్పాటు వెలకట్టలేనిదని అన్నారు. డాక్టర్లు, సిబ్బంది పాల్గొ న్నారు. -ఆర్కేపురం, మే 17 :

ఎపిక్ న్యూ స్విఫ్ట్ కారు విడుదల

చంపాపేట, మే17: మార్కెట్‌లోకి మంచి మైలేజినిచ్చే కార్లు వస్తే గిరాకీ పుల్‌గా ఉంటుంది... సంస్థ లాభాల్లో కొనసాగుతుం దని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మారుతి సుజుకీ కార్ల సంస్థ వారు తీసుకువచ్చిన నూతన ఎపిక్ న్యూ స్విఫ్ట్ కారును శుక్రవారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్‌లోని మారుతి సుజుకి షోరూంలో మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు చేపట్టిన కార్యక్రమానికి సంస్థ నిర్వాహకులు ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కారును విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ...సామాన్య ప్రజలు కొనుగోలు చేసే ధరలు అందుబాటులు ఉండే కార్లు మార్కె ట్‌లోకి తీసుకు రావాలని సూచించారు. ఇదే విధంగా మంచి మైలేజినిచ్చే విధంగా చూసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎండీ విజయ్‌గౌడ్, సీఈఓ నళినీ కాంత్, మారుతి ఎఫ్ఎస్‌డీఎం శ్రీనాథ్‌రెడ్డి, జీఎం కార్తీక్‌రెడ్డి, సెల్ఫ్ మేనేజర్ వీఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్లిస్ నాయకులపై ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి

సైదాబాద్, మే 17 : హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మజ్లిస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కో రుతూ భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా నాయ కులు సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి మాట్లా డుతూ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా దొంగ ఓట్లను గుర్తించే నేపథ్యంలో హిజాబ్‌ను తొల గించమని మహిళను అభ్యర్థి కోరటంలో తప్పేమి ఉందని ప్రశ్నించారు. పాస్‌పోర్ట్ ఆఫీ స్‌లో, విదేశాలకు వెళ్లేటప్పుడు లేని సంప్ర దాయం పోలింగ్ సమయంలోనే ఎందుకు వస్తుందని, పోలింగ్ బూత్‌లో అభ్యంతరం చెప్పటం పట్ల పలు అనుమానం వ్యక్తమవు తుందన్నారు. మజ్లిస్ పార్టీ నాయకులు యాసర్ అరాఫత్ బీజేపీ అభ్యర్థి మాధవీల తను దూషించటం దారుణమని, అతడిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా రాష్ట్ర సెక్రటరీ దశరథ లక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రేణుక ముదిరాజ్, తులసీ, వసంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వరదనీటి సమస్యలు లేకుండా చర్యలు

శంకేశ్వరబజార్‌లో వరదనీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, మే 17 : వరద నీటితో బస్తీవా సులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికా రులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆదేశించారు. శుక్రవారం సైదాబాద్, అజం పురా డివిజన్లలోని వరదనీటి ముంపు ప్రాంతాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరదనీరు సక్ర మంగా వెళ్లేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని నాలాల్లో వ్యర్థాలను తొలగిం చాలని ఆదేశించారు. శంకేశ్వరబజార్ నాలా వద్ద వరదనీరు పోకుండా మట్టి కుప్పలు, ఆక్రమణలున్నాయని, దీంతో వరదనీరంతా రోడ్లపైకి రావటంతో వాహనదారులు, బస్తీవా సులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, శంకే శ్వరబజార్ నాలా ప్రహరీ నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలని ఆయన అధికారు లకు సూచించారు. ఏఈ వెంకన్న, వర్క్‌ఇన్ స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే

మలక్‌పేట, మే 17: శాస్త్ర, సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో విద్యార్థులు టెక్నాలజీని అందిపు చ్చుకోవాలంటే సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఐడీయల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం బీజేఆర్ భవన్‌లో నిర్వహించిన దిల్‌సుఖ్‌నగర్ ఐడీయల్ మహిళా డిగ్రీ కళా శాల ఫేర్‌వెల్ డే వేడుకలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు పలు వురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యా ర్థులు ర్యాంప్‌పై క్యాట్ వాక్‌లు, ఫ్యాషన్ షోలతో అదరగొట్టారు. ఈ సందర్భంగా శ్రీ డలు, సాంస్కృతిక పోటీలు, వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులకు బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, కంప్యూటర్ సైన్స్ విభాగం హెచ్ఓడీ పద్మజ, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

మలక్‌పేట, మే 17: ప్రపంచ హైపర్ టెన్షన్ డే ను పురస్కరించుకొని శని వారం దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రేష్ఠ శ్రీ కమలా ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వ హకులు ఆనంద్ బాబు ఒక ప్రకట నలో తెలిపారు. ఫైబ్రో స్కాన్(ఫ్యాటీ లివర్ స్కాన్), 50 ఏండ్లు పైబడిన వారికి ఎముకల్లో క్యాల్షియం శాతాన్ని నిర్ధారించే బీఎండీ పరీక్ష, ఈసీజీ, జీఆర్‌బీఎస్, సీబీపీ తదితర వైద్య పరీ క్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆనంద్ బాబు తెలి పారు. ఉదయం పది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగనున్న ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అపాయింట్‌మెంట్ కోసం 040-277661188/ 8908901188 నంబర్లకు ఫోన్‌చేసి పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

వరల్డ్ హైపర్ టెన్షన్ డే

వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా టీఎస్ఆసుపత్రుల ఆధ్వర్యంలో వైద్యులు శుక్రవారం అవగాహన కల్పించారు. పలు ప్రాంతాల్లో 3కే వాక్‌థాన్ నిర్వహించారు. రక్తపోటు సంబంధిత, అనారోగ్య సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. డాక్టర్ శరత్‌చంద్ర, డా.సుమీత్, డా.దీపక్, డా.శశి. డా.పృథ్వీ, డా.అవి నాష్, డా.సోహైల్, డా.చంద్రకాంత్, డైరెక్టర్లు డా.కీర్తికర్ రెడ్డి, సీఓఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం బడంగ్‌పేటకు ..

బడంగ్‌పేట, మే17: ఇంత కాలం బాలా పూర్‌లో కొనసాగిన తహసీల్దార్ కార్యా లయం ఇక నుంచి బడంగ్‌పేటకు మార్చేం దుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యాన్ని నూతన భవనంలోకి మార్చిన తర్వాత ఖాళీగా ఉన్న భవనంలోకి తహసీ ల్దార్ కార్యాలయాన్ని మార్చడానికి అధికా రులు చక చకా పనులు చేయిస్తున్నారు. ఇప్ప టికే తహసీల్దార్ కార్యాలయం బోర్డును ఏర్పాటు చేశారు. తహసీల్దార్ చాంబర్, ఆర్ ఐల చాంబర్లు, డీటీ, కంప్యూటర్ ఆపరేటర్స్, రికార్డు రూం, సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయానికి రంగులు వేశారు. బాలాపూర్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ఇరుకుగా ఉండటం, కార్యాల యానికి వచ్చే వారికి అనువుగా ఉండక పోవ డంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకు న్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండాలన్న ఆలోచనకు

బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

పునాది వేసినట్లు ఉంది. మరికొన్ని కార్యాల యాలు కూడా బడంగ్‌పేటకు రానున్నట్లు తెలి పారు. ఇప్పటికే విద్యుత్ అధికారులు కూడా స్థలం దొరికితే బడంగ్‌పేటలో కార్యాలయం ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తు న్నారు. ఐదు ఆరు రోజులలో బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం బడంగ్‌పేటకు షిప్ట్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

బండ్లగూడ, మే 17: బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్‌లో విద్యుత్ స్తంభాలను ఏ ర్పాటు చేయాలని కార్పొరేటర్ ము ద్దం రాము కమిషనర్ శరత్‌చంద్రను శుక్రవారం కలిసి విజ్ఞప్తి చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. హిమాయత్‌సాగర్‌లో విద్యుత్ స్తం భాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా కర్రల సహాయంతో విద్యుత్ సర్వీస్ తీగలను తీసుకువస్తున్నారని వాపోయారు. దీంతో గాలి వీచిన ప్పుడు విద్యుత్ అంతరాయం కలిగి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.

సీవరేజీ పైపులైన్ పనులు పూర్తి చేయాలి

చిలుకానగర్‌లో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, మే 17 : అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని చిలుకా నగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని సాయి రాంనగర్, గణేష్‌నగర్ కాలనీలో శుక్రవారం సీవరేజీ పైపులైన్ పనులను కార్పొరేటర్ పరి శీలించారు. ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను సత్వరం పూర్తిచేయాలని సూచిం చారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడా లని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిం చాలని ఆదేశించారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, బాణాల నారాయ ణరెడ్డి, సదానందచారి, రాజమౌళి, శ్యామ్, బాలు, కాలనీప్రతినిధులు వెంకటేశ్వర్లు గుప్తా, సీతారామచారి, అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ, యాదయ్య, బుచ్చిరెడ్డి, జగదీశ్, సుధాకర్‌రెడ్డి, ఇందిర, పుష్ప, పద్మ, రమ్య పాల్గొన్నారు.

వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, మే 17 : వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని కాప్రా స ర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ చౌరస్తాలోని స్వామివారి విగ్రహం వద్ద నిర్వహించారు. ఎ మ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి స్వామివారి విగ్రహానికి పూలమాల వేసి ఆరాధన మహో త్సవంలో పాల్గొన్నారు. బ్రహ్మంగారి ఆల యం వద్ద భక్తులకోసం అన్నదానం నిర్వహిం చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు, కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మల్లికార్జునచారి, ప్రధాన కార్య దర్శి సమ్మని మురళీచారి, శ్యామ్‌సుందర్, చైర్మన్ కె. లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడు శ్రీనివాసాచారి, సలహాదారులు పూసాల బ్రహ్మచారి, పొలాస రమేశ్, ఉపాధ్యక్షుడు మునిగంటి రాంప్రదీప్, సత్యనారాయణ చారి, సద్గుణచారి, వెంకటాద్రి పాల్గొన్నారు.

ఉప్పల్: హబ్సిగూడ డివిజన్‌లోని వెంక టేశ్వరకాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు శుక్రవారం నిర్వ హించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, మే 17 : మరమ్మతుల కార ణంగా శనివారం ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధి లోని 11 కేవీ రాఘవేంద్రనగర్ ఫీడర్ పరిధి లో ఉదయం 6 : 30 నుంచి ఉదయం 7 గంటల వరకు విద్యుత్ ఉండదని అధికా రులు తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని బీర ప్పగడ్డ, ప్రశాంతినగర్, బ్యాంక్‌కాలనీ, ధర్మ పురి కాలనీ, సాయిరాం నగర్, రాఘవేంద్ర కాలనీ, అన్నపూర్ణకాలనీ, శ్రీగిరి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామని ఏఈ నిఖిల్ తెలిపారు. 11 కేవీ కూరగాయల మార్కెట్ ఫీడర్ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఏరియా, హనుమసాయికాలనీ, గాంధీ విగ్రహం లేన్, సౌత్ ఇండియా షా పింగ్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 7:30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ వెంకటేశ్వర ఆలయ ఫీడర్ పరిధి లోని వెంకటేశ్వరకాలనీ, సెవెన్‌హిల్స్ కాలనీ, పద్మావతి కాలనీలో ఉదయం 7 నుంచి 7 : 30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ శ్రీనివాసపురం ఫీడర్ పరిధిలోని శ్రీనివాసపురం, కామాక్షిపురం, యాదయ్య హోటల్, వెంకట్‌రెడ్డినగర్, వాసవినగర్ ప్రాంతాల్లో ఉదయం 7:30 నుంచి 8 గం టల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు రామం తాపూర్ ఏఈ రాములు తెలిపారు.

మల్కాజిగిరి, మే 17: అల్వాల్, మచ్చ బొల్లారం, భూదేవినగర్, ఆర్‌పీ నిలయం సబ్ స్టేషన్లు 11 కేవీ ఫీడర్‌కు మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 6 : 30 గంటల వరకు రిట్రీట్ కాలనీ, భవాని నగర్, వీబీఆర్ గార్డన్స్. మచ్చ బొ ల్లారం, భూదేవినగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 6 :30 నుంచి 7 గంటల వరకు ఆర్‌కే హోమ్స్, రుక్మిణి ఎన్‌క్లేవ్, సుందరమ్మ కాలనీ, శాంతినికేతన్ ఎన్‌క్లేవ్, రైల్వే కాలనీ, గ్రీన్‌ఫీల్డ్ కాలనీ, ముత్తంరెడ్డి నగర్, శివాన గర్, టెలికాం కాలనీ, సన్‌రైజ్ ఎన్‌క్లేవ్, హే మానగర్, పద్మావతికాలనీ, కానాజీగూడ. అ ల్వాల్, ఆర్‌పీ నిలయం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 7 నుంచి 7 : 30 వరకు వెంకటా పు రం, భాటియా బేకరీ, వెంకటరావుపేట్, రాజ్‌గోపాల్‌నగర్, మాధవినగర్, హెచ్ఎంటీ ఆఫీసర్స్ కాలనీ, పంచశీల కాలనీ. మచ్చ బొల్లారం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7: 30 నుంచి 8 గంటల వరకు సాయిరెడ్డి న గర్, శ్రీసాయి కాలనీ, చేతన్ హౌసింగ్ కా లనీ, కావేరి ఎన్‌క్లేవ్, స్నేహకాలనీ. మచ్చ బొ ల్లారం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 8 : 30గంటల వరకు అయ్యప్ప న గర్, హెచ్ఎంఆర్ కాలనీ, ఎరుకల బస్తీ, ధర్మ రెడ్డి కాలనీ, లప్పం గోడాన్స్, ఎంఈఎస్ కా లనీ, ఆశాజ్యోతి కాలనీ, గోపాల్‌నగర్. అల్వాల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 నుంచి 9 గంటల వరకు భూపతిరావునగర్, శక్తి గణేశ్ నగర్, అల్వాల్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

యువకుడు ఆత్మహత్య

చర్లపల్లి, మే 17 : మానసిక ఆందోళనకు గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకు న్నది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్ద చర్ల పల్లికి చెందిన లక్ష్మీనారాయణ తన కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. ఆయన కుమారుడు వెంకటరమణ (20) ఇంటర్ ఫెయిల్ అయి ఇంటి వద్ద ఉంటున్నాడు. గురువారం సాయంత్రం మానసిక ఆందోళ నకు గురైన అతడు ఇంట్లో చీరతో ఉరి వేసు కున్నాడు. కుటుంబసభ్యులు గమనించి పోలీ సులకు సమాచారం అందించారు. వైద్యశా లకు తరలించగా.. అప్పటికే వెంకటరమణ మృతి చెందిన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి.. ప్రజాదర్బార్



ప్రజాసమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ని యోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మం దుముల పరమేశ్వర్‌రెడ్డి అ న్నారు. ఆయన నివాసంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. కాల నీల ప్రజలు హాజరై సమస్యలను తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమ స్యల పరిష్కారానికి పరిష్కార చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు.

-ఉప్పల్, మే 17 :

సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తాం

చర్లపల్లి డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, మే 17 : చర్లపల్లి డివిజన్ సమగ్రా భివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. చర్లపల్లిలో శుక్రవారం కార్పొరేటర్ పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నెల కొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరి ష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా వర్షాలతో ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసు కువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, సానెం రాజుగౌడ్, సదానంద్, గోపి, పాండు, పెంటేశ్, ముత్యాలు, బాబు, వెంకట్‌రెడ్డి, గోవింద్‌రాజు, కరుణాకర్, విజయ్, పుష్పలత, రమ పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు రూ. 3కోట్లు

బండ్లగూడ, మే 17: ముస్లిం మతంలో హజ్‌యాత్ర ఎంతో ముఖ్య మైనదని, ప్రతి ముస్లిం హజ్‌యాత్ర తప్పని సరిగా చేయాలని కాంగ్రెస్ సీని యర్ నాయకుడు మహ్మద్ యాసిన్ అయ్యూబీ సూచించారు. హజ్ కమిటీ సీఈవో షేక్ లియాఖత్ హుస్సేన్ రూ.3 కోట్లు కేటాయించ